ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.06.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ పరీక్షల అవకతవకలపై గందరగోళం చెలరేగడంతో లోక్ సభ రేపటికి వాయిదా పడింది.
2. ఈరోజు భారతరత్న , మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.
3. అమెరికా అధ్యక్ష అభ్యర్థులు , డెమొక్రాటిక్ పార్టీకి చెందిన జో బిడెన్ , రిపబ్లికన్ల మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అట్లాంటాలో టెలివిజన్ చర్చలో పాల్గొని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు.
4. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య మహిళల క్రికెట్ టెస్ట్ మ్యాచ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 525 పరుగులు చేసింది.

ADJOURNED:

నీట్ పరీక్షల అవకతవకలపై గందరగోళం చెలరేగడంతో లోక్‌సభ వాయిదా పడింది. కడపటి వార్తలేంద సరికి రాజ్యసభలో చర్చలు కొనసాగుతున్నాయి. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈరోజు విపక్షాల నిరసనతో లోక్ సభ మొదటి వాయిదా తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి సమావేశమైనప్పుడు, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు.. కాంగ్రెస్ , డీఎంకే, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ తదితర పార్టీల సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. దీనిపై విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. రాష్ట్రపతి ప్రసం గానికి

ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తవచ్చని ఆయన అన్నారు. నీట్ పరీక్షల అంశంపై చర్చించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను తిరస్కరించిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు , కాంగ్రెస్, తదితర ఇతర ప్రతిపక్షాలు సభ గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. దీంతో గందరగోళం నెలకొనడంతో సభను రేపటికి వాయిదా వేశారు. అంతకుముందు , ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు , విపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీసులను స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చ చేపట్టిన తర్వాత రాజ్యసభలోనూ నీట్ అంశంపై గందరగోళం చోటుచేసుకుంది. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చను కొనసాగిస్తూ , బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. నీట్‌పై నిరసన వ్యక్తం చేస్తున్న సభ్యులతో పాటు ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే కూడా సభా వేదిక వద్దకు వెళ్లారు . ప్రతిపక్ష నేత సభా వేదిక వద్దకు వెళ్లడం ఇ దే తొలిసారి అని ఖర్గే తీరుపై చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

NEWS ON AIR

**RAJYA SABHA**

పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగా నికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రతిపక్షాల వాగ్వాదం మధ్య రాజ్యసభ ఈరోజు చర్చను చేపట్టింది. కాగా, ఈ వాగ్వాదం నీట్ పరీక్ష అంశం కేంద్రంగా జరిగింది. చర్చకు మొత్తం 21 గంటల సమయం కేటాయించారు. చర్చను ప్రారంభించిన బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది గత పదేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్‌డీఏకే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెప్పారు. మూడో ప్రయత్నంలో లోక్‌సభలో మూడు అంకెల మార్కులను సాధించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ ఎంపీ విమర్శించారు. గ్రేట్ బ్రిటన్‌ను మించి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని త్రివేది అన్నారు. ప్రభుత్వం 34 కోట్ల ఎల్‌ఈడీ బల్బులను పంపిణీ చేసిందని , ఇందువల్ల భారత్ గ్రీన్ ఎనర్జీ పట్ల తన నిబద్ధతను

తెలియజేస్తోందని అన్నారు. మరో పార్టీ ఎంపీ రాకేష్ సిన్హా మాట్లాడుతూ... కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎంపీ గోల బాబురావు ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రశంసించారు. భారత రాజ్యాంగ రూప కర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ J&Kలో ఆర్టికల్ 370 రద్దుకు అనుకూలంగా ఉండే వారని అ న్నారు. ఎన్డీఏ కూటమిలో మిత్రపక్షంగా ఉన్నందున ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి , టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సూచీలు తక్కువగా ఉన్నాయని, ప్రత్యేక హోదాతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందని గోల బాబురావు అన్నారు. ఈ చర్చలో బీజేపీకి చెందిన కవితా పాటిదార్ , కృష్ణ లాల్ పన్వార్, డాక్టర్ భీమ్ సింగ్, డాక్టర్ అనిల్ బోండే, రామ్ చందర్ జంగ్రా తదితరులు పాల్గొన్నారు. చర్చ సాగుతోంది.

NEWS ON AIR

TRIBUTES:

ఈరోజు భారతరత్న , మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధి, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర సీనియర్ నేతలు, ప్రముఖులు పివికి ఘనంగా నివాళులర్పించారు. ఇలా ఉండగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో నరసింహారావు సమాధి ఉన్న జ్ఞానభూమిని పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు సందర్శించి పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నరసింహారావు బహుముఖ ప్రజ్ఞాశాలి , బహుభాషావేత్త, దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని , కీలకమైన సంస్కరణలను అమలు చేసి దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడిన మేధావి అని కొనియాడారు. ఇలా ఉండగా ముఖఅయమంత్రి రేవంత్ రెడ్డి ఒక

సందేశమిస్తూ... మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు సంస్కరణలు తీసుకువచ్చి దేశ ఆర్థిక ప్రగతిని వేగవంతం చేశారని కొనియాడారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పివి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

**HEMANT SOREN BAIL**

8.36 ఎకరాల భూమిని ఆక్రమించిన కేసులోను, మనీలాండరింగ్ కేసులో రిమాండ్ లో ఉన్న జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు రాష్ట్ర హైకోర్టు ఈరోజు బెయిల్ మంజూరు చేసింది. భూ కుంభకోణం ద్వారా మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలపై సోరెన్ ప్రస్తుతం రాంచీలోని బిర్సా ముండా సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ ఏడాది జనవరి 31న సోరెన్‌ను ఈడి అరెస్టు చేసింది.
NEWS ON AIR

**US PRESIDENTIAL CANDIDATES**

అమెరికా అధ్యక్ష అభ్యర్థులు , డెమొక్రాటిక్ పార్టీకి చెందిన జో బిడెన్ , రిపబ్లికన్ల మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అట్లాంటాలో టెలివిజన్ చర్చలో పాల్గొని అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారానికి శుభారంభం చేశారు. ఒకరిపై ఒకరు వ్యక్తిగత దాడులకు దిగడమే కాకుండా ఆర్థిక వ్యవస్థ, ఇమ్మిగ్రేషన్, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై వారి మధ్య చర్చలు సాగాయి. ట్రంప్ తన పదవీ కాలంలో ఆర్థిక స్థితి మెరుగ్గా ఉందని అంటూ... కోవిడ్-19 మహమ్మారిని అరికట్టే తన చర్యలను వివరించారు . పెరిగిన ధరలపై ప్రశ్నకు సమాధానమిస్తూ , అధ్యక్షుడు బిడెన్, COVID-19 మహమ్మారి సమయంలో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను సవ్యంగా నిర్వహించలేదని విమర్శించారు . కూలిపోతున్న ఆర్థిక వ్యవస్థ స్థితి తనకు ట్రంప్ నుంచి వారసత్వంగా వచ్చిందని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని , నిరుద్యోగం పదిహేను శాతంగా ఉందని, ఇది భయంకరమైన పరిస్థితి అని బిడెన్ ఆరోపించారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ ,

తాను అధికారంలో ఉన్నప్పుడు అమెరికా గొప్ప ఆర్థిక వ్యవస్థగా ఉందని పేర్కొన్నారు. అధ్యక్షుడు బిడెన్ ఇజ్రాయెల్ హమాస్ యుద్ధంపై వ్యాఖ్యానిస్తూ , హమాస్‌ను పూర్తిగా నిర్మూలించాలని అనగా, తాను అధికారంలోకి వస్తే యుద్ధాన్ని కొనసాగిస్తానని అంటూ మాజీ అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్షుడు బిడెన్‌పై ఎదురుదాడికి దిగారు.

NEWS ON AIR

**VIKRAM MISRI**

1989 బ్యాచ్ ఇండియన్ ఫారిన్ సర్వీస్ ఐఎఫ్ఎస్ అధికారి విక్రమ్ మిస్రీ తదుపరి విదేశాంగ కార్యదర్శిగా నియమితులయ్యారు. వచ్చే నెల 14తో పదవీకాలం ముగియనున్న వినయ్ మోహన్ క్వాత్రా స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. మిస్రీ ప్రస్తుతం జాతీయ భద్రతా మండలి సచివాలయంలో డిప్యూటీ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారు. చైనా , మయన్మార్, స్పెయిన్‌లలో భారత రాయబారిగా పనిచేశారు. ముగ్గురు ప్రధాన మంత్రులు అంటే 1997లో ఇందర్ కుమార్ గుజ్రాల్, 2012లో డాక్టర్ మన్మోహన్ సింగ్, 2014లో నరేంద్ర మోదీకి ప్రైవేట్ సెక్రటరీగా పనిచేసిన అనుభవం మిస్రీకి ఉంది.

NEWS ON AIR

NTA:

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ NTAలో సంస్కరణలు సిఫార్సు చేసేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన నిపుణుల ఉన్నత స్థాయి కమిటీ విద్యార్థులు , తల్లిదండ్రుల నుండి సూచనలను ఆహ్వానిస్తోంది. ఈ కమిటీకి ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కె రాధాకృష్ణన్ నేతృత్వం వహిస్తున్నారు. mygov వెబ్‌సైట్ ద్వారా సూచనలు , అభిప్రాయాలను పంపవచ్చు. జూలై 7 వరకు ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చు.

News on air

**WOMEN'S CRICKET**

చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య మహిళల క్రికెట్  టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకు  న్నారు. భారత మహిళలు తొలి సెషన్‌లోనే 100 మార్కును దాటి 130 పరుగులు చేశారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 525 పరుగులు చేసింది. షెఫాలీ వర్మ 205 పరుగులు, స్మృతి మంధాన 149 పరుగులు చేశారు.

NEWS ON AIR

**DELHI LIEUTENANT GOVERNOR**

ఢిల్లీ నగరంలో రుతుపవనాలకు ముందు కురిసిన వర్షాల నేపథ్యంలో  మురుగు కాలువలు, నీటి సరఫరా పరిస్థితిని సమీక్షించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఈరోజు ఢిల్లీ ప్రభుత్వ సంబంధిత అన్ని సంస్థల అత్యవసర సమావేశాన్ని  నిర్వహించారు. ఢిల్లీ జల్ బోర్డు , ప్రజా పనుల శాఖ , ఇరిగేషన్ అండ్ ఫ్లడ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ , ఢిల్లీ నగర పాలక సంస్థ , న్యూఢిల్లీ పురపాలక మండలి , ఢిల్లీ పోలీస్ , ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ , జాతీయ విపత్తు నిర్వహణ దళం అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

NEWS ON AIR

**HEMANT SOREN BAIL**

Jharkhand High Court today granted bail to jailed former Chief Minister Hemant Soren in a money laundering case related to illegal possession of 8.36 acres of land. Soren is currently lodged in Birsa Munda Central Jail in Ranchi on charges of money laundering through land scam. Soren was arrested by the ED on January 31 this year.

**DELHI LIEUTENANT GOVERNOR**

Delhi Lieutenant Governor, VK Saxena today convened an emergency meeting of all concerned agencies of Delhi Government to review the

situation arising out of severe waterlogging, overflow of unsilted drains and backflow of clogged sewer lines, in wake of the pre-monsoon rains in the City. Officials of the Delhi Jal Board, Public Works Department, Irrigation and Flood Control Department, Municipal Corporation of Delhi, New Delhi Municipal Council, Delhi Police, Delhi Development Authority and National Disaster Response Force were present in the meeting. Mr. Saxena also reviewed the preparedness and emergency response of various departments to deal with the situation, as indeed the monsoon season is yet to fully set in. Mr. Saxena has issued several directions for immediate action including establishment of an 24 into seven emergency control room, testing of all static pumps and undertaking of the desilting works of all drains. Mr. Saxena has further issued directions for the Traffic police to roll out regular traffic advisories in case of water logging. Irrigation and Flood Control Department has been directed to regularly be in touch with their counterparts in Haryana and upper reaches of Himachal Pradesh to assess rainfall levels, discharges from Hathnikund barrage. The Delhi LG has also asked the Revenue department to activate the disaster response cell under Delhi Disaster Management Authority in the eventuality of excessive rainfall. Power department will ensure that DISCOMS take preventive measures. Mr. Saxena has said that All senior officers of municipal bodies, engineering departments should be present in the field to monitor critical locations.

**US PRESIDENTIAL CANDIDATES**

US Presidential candidates, Joe Biden of the Democratic Party and former President Donald Trump of the Republicans had their first showdown of the televised debate in Atlanta on Thursday. Besides hurling personal attacks on each other, their debate touched the the topics like, economy, immigration, healthcare. Trump began the debate by boasting about the state of the economy during his tenure and handling Covid-19 pandemic. Answering the question over increased prices, the President Biden blamed the Donald Trump's government over their alleged mismanagement of economy during the COVID-19 pandemic. Mr Biden said that he got a economy that was on free fall, economy had collapsed and the unemployment rate was on fifteen per cent which was terrible. In response to this, Mr Trump claimed that the US had the greatest economy when he was in power. Trump said, they got hit with Covid, and they spent the

money necessary so they wouldn't end up in a great depression. While commenting on the Israel Hamas war, President Biden took the stance that Hamas should never be allowed to continue. Former President Trump again hit back at President Biden saying if he was in power, he would let the war go on.

**RAJYA SABHA**

The Rajya Sabha today took up discussion on the motion of thanks on the President Dropoudi Murmu's address to the joint sitting of Parliament amidst opposition's ruckus on the NEET examination issue. A total of 21 hours have been allotted for the discussion. Initiating the discussion, BJP MP Sudhanshu Trivedi highlighted the achievements of the government in the last ten years. In the recent Lok Sabha elections, he said, the NDA has got more vote shares in the Southern states in comparison to the Congress party. The BJP MP added that the Congress party failed to get three digit marks in Lok Sabha in the third attempt. Mr. Trivedi said that India has become the fifth largest economy in the world leaving behind Great Britain. He said that the government has distributed 34 crore LED bulbs which shows its commitment towards green energy. Another party MP Rakesh Sinha also criticized the Congress for undermining the Constitution. He said, the opposition works with the mindset of flexible morals which means whenever they win elections they praise EVM while they criticize the EVM when they face defeat. YSR Congress MP Gola Babu Rao praised the BJP-led government for abrogating Article 370 in Jammu and Kashmir. He said architect of the Indian Constitution Dr. B.R. Ambedkar was in favour of abrogation of article 370 in J&K. He also asked Chief Minister of Andhra Pradesh and TDP chief Chandrababu Naidu to demand for special category status to Andhra Pradesh as he is also an alliance partner in the National Democratic Alliance. He said Andhra Pradesh lacks on development indices and according special status would help in overall development of the state. Kavita Patidar, Krishna Lal Panwar, Dr. Bhim Singh, Dr. Anil Bonde, Ram Chander Jangra of BJP and others participated in the discussion. The discussion is underway.

**VIKRAM MISRI**

The 1989 batch Indian Foreign Service IFS officer Vikram Misri has been appointed as the next Foreign Secretary. He will succeed Vinay Mohan Kwatra whose tenure is ending on 14th of next month. Mr Misri is currently serving as Deputy National Security Advisor in the National Security Council Secretariat. He has served as Indian Envoy in China, Myanmar and Spain. Mr Misri has the rare distinction of serving as Private Secretary to three Prime Ministers, Inder Kumar Gujral in 1997, Manmohan Singh in 2012 and Narendra Modi in 2014.

## WOMEN'S CRICKET

In Women's Cricket, the one off test match between India and South Africa is underway at the M.A. Chidambaram Stadium in Chennai. Indian Captain Harmanpreet Kaur won the toss and elected to bat. Indian women went off on a scoring spree as in the first session itself they crossed the 100 mark, making 130. Both the openers, Shafali Varma and Smriti Mandhana hit a century. Smriti scored 149. Till last reports, hosts India were 297 for 1. This is India's third Test match of the season whereas South Africa is playing their third of this calendar year away from home. Before this match South African women played test match in India nearly 10 year's ago, in November 2014. In Chennai, the sky is going to be overcast in the first half of the Test while there is forecast of rain for the latter half. With the practice pitches offering ample turn, spinners are expected to play a major role as the game progresses.